సమాజ నిర్దేశకులు ఉపాధ్యాయులు

ఉపాధ్యాయులు నవ సమాజ నిర్మాతలని వక్తలు పేర్కొన్నారు. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల వ్యాప్తంగా గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉత్తమ గురువులను అధికారులు, ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు సత్కరించారు. విద్యాభివృద్ధికి వారు అందిస్తున్న సేవలను కొనియాడారు. – సాక్షి నెట్‌వర్క్



సోంపేట: బాలకృష్ణ జూనియర్ కళాశాలలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న జాగృతి సంస్థ ప్రతినిధులు



ఇచ్ఛాపురం రూరల్: మండల ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు



కంచిలి: ఎంఈఓలు శివరాంప్రసాద్, చిట్టిబాబులను సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు



కాశీబుగ్గ: ఆర్‌కేపురంలో సత్యసాయి విద్యావిహార్‌లో టీచర్లకు సన్మానం



టెక్కలిలో విశ్రాంత ఉపాధ్యాయులు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న ఉప విద్యా శాఖాధికారి, ఎంఈఓలు



కాశీబుగ్గ: పలాస లయన్స్ వనితా సభ్యుల గురువులకు సత్కారం



కోటబొమ్మాళి ఎంపీడీఓ కార్యాలయంలో గురువులకు సన్మానం



ఇచ్ఛాపురం రూరల్: రూరల్ పోలీస్ స్టేషన్‌లో విశ్రాంతి టీచర్లను సత్కరిస్తున్న సీఐ చిన్నంనాయుడు, ఎస్‌ఐ శ్రీనివాస్



కోటబొమ్మాళి ఎంపీడీఓ కార్యాలయంలో గురువులకు సన్మానం



టెక్కలి: ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న చైర్మన్ డాక్టర్ కె.సోమేశ్వరరావు



సంతబొమ్మాళి: సీతానగరం పాఠశాలలో సర్వేపల్లి విగ్రహం వద్ద నివాళ్లు అర్పిస్తున్న ఉపాధ్యాయులు



పలాస: కిష్టుపురంలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్తులు



సంతబొమ్మాళి: మండల ఉత్తమ ఉపాధ్యాయురాలు శోభారాణిని సన్మానిస్తున్న ఎంఈఓ చిన్నవాడు



కవిటిలో సర్వేపల్లి విగ్రహానికి పూలమాల వేసిన సర్పంచ్ పూడి లక్ష్మణరావు



టెక్కలి: పాతనౌపడ సర్వోదయ కళాశాలలో సర్వేపల్లి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు



కాశీబుగ్గ: పలాసలో విశ్రాంత గురువులను సత్కరిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు



నందిగాం: ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తులసీ ప్రసాద్ దంపతులను సన్మానిస్తున్న ఎంపీపీ శ్రీరామమూర్తి, అజయ్‌కుమార్



ఇచ్ఛాపురం: ప్రభుత్వోన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులకు సత్కారం



టెక్కలి: చాకిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో క్విజ్ విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు, నిర్వాహకులు



కవిటి: బొరివంకలో ఎంఈఓ ధనంజయమజ్జిని సన్మానిస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు రామారావు, అశోక్



సోంపేట: ఎంఈఓ జోరాడును సన్మానిస్తున్న పీఆర్‌టీయూ సంఘ ప్రతినిధులు



కాశీబుగ్గ: కొత్తపల్లి హైస్కూల్లో ఉపాధ్యాయులకు సత్కారాలు



నందిగాం హైస్కూల్ ఆవరణలో సర్వేపల్లి విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న పేరాడ తిలక్, నాయకులు



ఇచ్ఛాపురం: ప్రభుత్వ డిగ్రీకళాశాల ఆవరణలో సర్వేపల్లి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపల్ రజనీకుమార్

క్లుప్తంగా

పొలం పిలుస్తోంది పోస్టర్ ఆవిష్కరణ

కవిటి: వ్యవసాయ అనుబంధ శాఖల రైతుకు అందిస్తున్న వివిధ సేవలు మరింతగా విస్తరించి రైతు సాధికారతే లక్ష్యంగా 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించాలని ఎమ్మెల్యే బి.అశోక్ అన్నారు. రామయ్యపుట్టుగలోని తన క్యాంపు కార్యాలయంలో గురువారం పొలం పిలుస్తోంది పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్య క్రమంలో సోంపేట మండల వ్యవసాయాధికారి బొర్ర నరసింహమూర్తి, రైతులు పాల్గొన్నారు.

ఉపకరణాల వితరణ



ఎంఈఓలకు ఉపకరణాలను అందజేస్తున్న అలేఖ బెహరా

కంచిలి: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బొగాబెని ప్రాథమికోన్నత పాఠశాలకు ఎస్‌ఎంసీ వైస్ చైర్‌పర్సన్ అలేఖ బెహరా రూ.12వేలు విలువైన ఉపకరణాలు గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓలు శివరాంప్రసాద్,కుంబి చిట్టిబాబు, హెచ్‌ఎం పరుశురాం చైర్‌పర్సన్ లలిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

సోంపేట: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందని ఐసీడీఎస్ ఏసీడీపీఓ గోవిందరాజులమ్మ అన్నారు. పోషకాహార మాసోత్సవాలు సందర్భంగా మామిడిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో సుపోషణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. పోషకాహారంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేపట్టారు. గ్రామస్తులు, అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తీర ప్రాంతాల్లో గస్తీ

ఇచ్ఛాపురం రూరల్: సముద్ర తీర ప్రాంతాలు, సరిహద్దుల్లో గురువారం పోలీసులతో గస్తీ ఏర్పాటు చేసినట్లు సీఐ మీసాల చిన్నంనాయుడు అన్నారు. విదేశీ చొరబాటుదారులు, తీవ్రవాదులు సముద్రతీర ప్రాంతాల గుండా మన దేశంలోకి చొరబడకుండా గస్తీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా డొంకూరు, తిప్పనపుట్టుగ, ఇన్నేశుపేట జంక్షన్‌లలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు.

పూడిలంకలో వంతెన నిర్మించాలి



ఆర్డీఓకు వినతి పత్రం అందిస్తున్న గ్రామస్తులు

వజ్రపుకొత్తూరు: 'పూర్వం నుంచి ఇక్కడే ఉంటున్నాం.. బయటకు రాలేం. మాకు వంతెన ఒక్కటే సమస్య. అది నిర్మించి ఇవ్వండి' అంటూ పూడిలంక ప్రజలు పలాస ఆర్డీఓ భరత్‌నాయక్‌ను వేడుకున్నారు. మండలంలోని పూడిలంక ఉప్పుటేరుపై ఉన్న కాలిబాట రహదారిని గురువారం ఆయన పరిశీలించారు. వంతెన ఎందుకు ఆగింది, ఎంత ఖర్చు అవుతుందని పీఆర్ ఈఈ ఎస్.రామకృష్ణ, డీఈఈ జి.రవిబాబులను అడిగి తెలుసుకున్నారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పూడిలంక సమస్యను పంచాయతీరాజ్ మంత్రి, డిప్యూటీ సీఎం కె.పవన్ కల్యాణ్‌కు వివరించడంతో ప్రస్తుతం వరదలు ముంచెత్తుతున్న సందర్భంగా ఆర్డీఓ పరిశీలించారు. 450 మీటర్ల పొడవున రూ.3.90కోట్లుతో రెండు శ్లాబ్ కల్వర్టులను నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపినట్లు ఇంజినీరింగ్ అధికారులు ఆర్డీఓకు వివరించారు. డీప్ వాటర్‌తో పాటు మెరైన్ క్లే ఉండడం వల్ల అక్కడ భవిష్యత్‌లో చేపల వేట చేసే పడవలు వంతెన కింద నుంచి పోయేలా శ్లాబ్ కల్వర్టులు మాత్రమే నిర్మించాలని ఆయనకు వివరించారు. దీంతో ఆయనకు డీపీఆర్‌ను అందించారు. ఈ సందర్భంగా జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ వి. దుర్గారావు, దువ్వాడ వంశీకృష్ణ చౌదరి, సర్పంచ్ బత్తిన ప్రసాద్, కీలు సరస్వతి గ్రామస్తులతో కలిసి పూడిలంక సమస్యపై ఆర్డీఓకు వినతి పత్రం అందించారు.

కేసుల రాజీకి కృషి చేయాలి



అధికారులతో సమీక్షిస్తున్న జూనియర్ సివిల్ జడ్జి ప్రసన్నలత

కోటబొమ్మాళి: గ్రామాల్లోని సచివాలయ ఉద్యోగులు, రెవెన్యూ, పోలీసు సిబ్బంది ఉమ్మడిగా పనిచేసి ఈ నెల 14న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా కృషి చేయాలని జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్.ప్రసన్నలత అన్నారు. గురువారం కోర్టు హాలులో కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, జలుమూరు రెవెన్యూ, పోలీసు అధికారులతో లోక్ అదాలత్‌పై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో సబ్ రిజిస్ట్రార్ జి.రాజు, తహసీల్దార్లు లక్ష్మీనారాయణ, హరిబాబు, ఏజీపీ ఎస్.తిరుపతి, బార్ అధ్యక్షుడు ఎల్.శ్రీనివాసులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకే అనుమతులు

వజ్రపుకొత్తూరు: నాలా అనుమతులు నిబంధనల మేరకు మంజూరు చేస్తున్నామని పలాస ఆర్డీఓ భరత్‌నాయక్ స్పష్టం చేశారు. గురువారం రెయ్యిపాడు పంచాయతీ బత్సలవానిపేటలో నాలా చెల్లింపు చేసిన రైతు బి.వైకుంఠరావు భూమిని పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పి.బాల, ఉప తహసీల్దార్ వి.గిరిరాజ్, ఎంఆర్‌ఐ డి. పవిత్ర, వీఆర్‌ఓ రాజు, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

ఆఫ్‌షోర్ పనులు పూర్తి చేయాలి

- అప్పయ్యదొర వర్ధంతి కార్యక్రమంలో మాజీ మంత్రి సీదిరి

కాశీబుగ్గ/నందిగాం/వజ్రపుకొత్తూరు: ఆఫ్‌షోర్ పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషకు మీడియా ముఖంగా కోరారు. పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ కేటీరోడ్డులో దివంగత ఎంపీ హనుమంతు అప్పయ్యదొర 11వ వర్ధంతి సందర్భంగా గురువారం నిర్వహించిన కార్యక్రమంలో దొర విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో హనుమంతు వెంకటరావుదొర, రంగారావుదొర, మురళీదొర, రామ్మోహనదొర, లాయర్ బాలకృష్ణ, మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు తదితరులు పాల్గొన్నారు. అప్పయ్యదొర విగ్రహానికి ఎమ్మెల్యే శిరీష పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు లొడగల కామేశ్వరరావు, వజ్జ బాబూరావు, దువ్వాడ శ్రీకాంత్, మల్లా శ్రీనివాసరావు, గాలి కృష్ణారావు, బడ్డ నాగరాజు, గురిటి సూర్యనారాయణ పాల్గొన్నారు. నందిగాం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అప్పయ్యదొర విగ్రహానికి వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, మాజీ ఎంపీపీ యర్ర చక్రవర్తి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, జద్యాడ జయరాం, అంబోడి విష్ణు, మడపాల సంజీవరావు, చిన్ని జోగారావు, కణితి నారాయణమూర్తి, బొమ్మాళి గున్నయ్య, తమిరె రాజు, పోలాకి మోహనరావు, బార్నాన బాబూరావు, శంబాన దానయ్య, బొంగి హనుమంతరావు, తమిరె దేవేంద్ర, నందిగాం మహేష్, బార్నాన జోగారావు, బాలక ప్రభాకరరావు, నాగరాజు, కురమాన ఉత్తం కుమార్, పిట్ట శ్రీను తదితరులు పాల్గొన్నారు. వజ్రపుకొత్తూరు మండలం బెండిగేటు బైపాస్ రహదారి వద్ద ఉన్న అప్పయ్యదొర విగ్రహానికి జనసేన పలాస నియోజవకర్గ ఇన్‌చార్జి డాక్టర్ వి.దుర్గారావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



కాశీబుగ్గలో అప్పయ్యదొర దొర విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు



నందిగాంలో అప్పయ్యదొర విగ్రహానికి పూలమాలలు వేస్తున్న పేరాడ తిలక్, నాయకులు

కె.నారాయణ హైస్కూల్లో టీచర్స్‌డే

కాశీబుగ్గ: మందస మండలం కుంటికోట కె.నారాయణ హైస్కూల్లో సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యావేత్తలను సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. అనంతరం కరస్పాండెంట్ జి.రోహిణిశంకర్‌ను సత్కరించారు.



కరస్పాండెంట్ జి.రోహిణిశంకర్‌ను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

సంక్షిప్తంగా...

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సోంపేట: మండలంలోని బారువ రూరల్ ఫీడర్ పరిధిలో పలాసపురం, లక్కవరం గ్రామాలతో పాటు జింకిభద్ర, బెంకిలి వ్యవసాయ విద్యుత్ లైన్లకు శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఈఈ పి.యోగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. అక్కుపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని వంకులూరు, అక్కుపల్లి, బైపల్లి, గరుడబద్ర, మెట్టూరు, చీపురుపల్లి, రాజాం, బాతుపురం గ్రామాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

మున్సిపల్ మేనేజర్‌గా రవిబాబు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ మేనేజర్‌గా పూడి రవిబాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

పర్యావరణ కోణంలో కిడ్నీ పరిశోధనలు

కవిటి: ఉద్దానం ప్రాంతంలో అంతుచిక్కని కారణాలతో మృత్యుఘంటికలు మోగిస్తున్న క్రానిక్ కిడ్నీ డిసీజ్‌లపై పర్యావరణ కారకాల కోణంలో పరిశోధనలు చేయనున్నట్టు అమెరికాకు చెందిన కొలంబియా వర్సిటీ పర్యావరణ నిపుణులు ప్రొఫెసర్ లెక్స్ వాన్ జీన్ అన్నారు. గురువారం కవిటి మండలం బొరివంకలో తన బృందంతో కలిసి ఆయన స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో చిన్నారులతో ముఖాముఖి నిర్వహించారు. వారి భౌతిక శారీరక దారుఢ్యం, ఆహారపు అలవాట్లు తదితరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే బి.అశోక్ పరిశోధన బృందంతో మాట్లాడారు. ఈ పరిశోధనల్లో ప్రధానంగా గాలి, ధూళి, మట్టి, నీరు తదితరాలపై దృష్టి సారించినట్టు తెలిపారు. అనంతరం పరిశోధన బృందం ప్రధానపుట్టుగను సందర్శించింది.

నవరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్సీకి ఆహ్వానం

కవిటి : మండలంలోని జగతి పార్క్ స్ట్రీట్‌లో నిర్వహించనున్న గణపతి నవరాత్రి ఉత్సవాలకు హాజరు కావాలని కోరుతూ కమిటీ సభ్యులు గురువారం ఎమ్మెల్సీ నర్తు రామారావుకు ఆహ్వానపత్రిక అందించారు. ఆయనతో పాటు కవిటి ఎంపీపీ కడియాల పద్మ, ప్రకాష్‌లను కూడా ఆహ్వానించారు.

పలు కుటుంబాలకు పరామర్శ

కంచిలి: మండలంలోని అంపురం గ్రామానికి చెందిన పిట్ట దుర్యోధన భార్య బైరమ్మ ఇటీవల మృతి చెందింది గొల్లకంచిలి పంచాయతీకి చెందిన సంబాన రామారావు ఇటీవల మృతి చెందాడు. వారి కుటుంబాలను గురువారం ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి పరామర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయం, జేసీఎస్ కన్వీనర్ కొనపల సురేష్, ఏఎంసీ చైర్మన్ లడ్డు కేశవ్ పాత్రో, అంపురం సర్పంచ్ మద్ది అప్పారావు, పార్టీ నాయకులు డొక్కరి దాలయ్య పాల్గొన్నారు.

కె.కొత్తూరులో అన్నదానం

టెక్కలి: మండలంలోని కె.కొత్తూరులో ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు గురువారం అన్నదానం నిర్వహించారు. కళాశాలకు చెందిన సీఎస్ఈ ఫైనలియర్ విద్యార్థులు షిర్డీసాయి మందిరం వద్ద ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

బారువ స్టేషన్ తనిఖీ

సోంపేట:బారువ తీర ప్రాంత గస్తీపై మెరైన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని మెరైన్ అదనపు ఎస్పీ మధుసూదనరావు అన్నారు. సాగర్ కవచ్ తనిఖీల్లో భాగంగా బారువ మెరైన్ పోలీస్ స్టేషన్‌ను గురువారం సందర్శించి రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో సీఐ రమేష్‌కుమార్, ఎస్‌ఐ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత పాటించాలి

వజ్రపుకొత్తూరు రూరల్: సీజన్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ సీహెచ్.ఈశ్వరమ్మ అన్నారు. మండలంలోని అక్కుపల్లి, నువ్వలరేవు గ్రామాల్లో రెండు రోజులుగా సర్పంచ్‌లు లండ లోలాక్షి, వైఎస్సార్ సీపీ నాయకులు లండ రామలింగం సమక్షంలో పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారు. ఈ పనులను గురువారం ఎంపీడీఓతో పాటు ఈఓపీఆర్‌డీ డిక్కల తిరుమలరావు పర్యవేక్షించారు. పంచాయతీ కార్యదర్శులు ఆదిల్ షా,రాజేష్ పాల్గొన్నారు.

నందిగాం: దేవుపురం పంచాయతీలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను సర్పంచ్ యర్ర విశ్వశాంతి, పంచాయతీ కార్యదర్శి రమణబాబు పర్యవేక్షించారు.

దాతల సహకారంతో గ్రామాలాభివృద్ధి

సోంపేట: దాతల సహకారంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే బి. అశోక్, మాజీ ఎమ్మెల్యే గౌతు శివాజీ అన్నారు. సోంపేట పట్టణంలోని శ్మశాన వాటికలో స్నాన ఘట్టాన్ని గ్రామానికి చెందిన రెల్ల చంద్రయ్య జ్ఞాపకార్థం కుమారులు రెల్ల నారాయణ, రెల్ల కామేష్ ఏర్పాటు చేశారు. ఈ స్నాన ఘట్టాన్ని గురువారం ప్రారంభించారు.

ఉత్తమ గురువులకు పురస్కారాలు

శ్రీకాకుళం క్రైమ్: టీచర్స్ డే సందర్భంగా గురువారం శ్రీకాకుళం నగరంలోని అంబేడ్కర్ ఆడిటోరియంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధ్యక్షతన డీఈఓ తిరుమల చైతన్య ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. మంత్రులు, ఎమ్మెల్యేల చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేశారు.



హెచ్.శివానంద ప్రకాశరావు, ఎస్‌ఏ, రాళ్లపేట | సీహెచ్.లక్ష్మణరావు, ఎస్‌ఏ, నిమ్మాడ | సరేంద్రనాథ్ పట్నాయక్, ఎస్‌ఏ, కొళిగాం | కొప్పల రామాచారుడు, ఎస్‌ఏ, మంచినీళ్లపేట | దుర్గాప్రసాద్ పాడి, ఎస్‌ఏ, సువగాడ | కొయ్యల శ్రీనివాసరావు, ఎస్‌ఏ, బ్రాహ్మణతర్లా | పి.లక్ష్మిదేవి, కేజీబీవీ ప్రత్యేకాధికారి, కవిటి | అవార్డు అందుకుంటున్న పోలవరం హైస్కూల్ హెచ్‌ఎం పులుగుజ్జు విల్లామ్స్

యుఎస్‌ఎస్ సరస్వతీదేవి, ఎస్‌ఏ, నిమ్మాడ | ఆర్.సోమేశ్వరరావు, ఎస్‌ఏ, పలాస | నల్ల నీలకాంత, ఎస్‌ఏ, మందస | కె.జానకిరావు, ఎస్‌ఏ, కవిటి | టి.ప్రసాదరావు, ఎస్‌ఏ, లఖిదాసుపురం | సాలుగు శ్రీనివాసరావు, ఎస్‌ఏ, మామిడిపల్లి | తోట కామేశ్వరరావు, ఎస్‌ఏ, మామిడిపల్లి | కడంగ నిరంజన్, ఎస్‌ఏ, బూరగాం | బందారు శంకరం, ఎస్‌జీటీ, ఇన్నేసుపేట

మొదలవలస హేమలత, ఎస్‌జీటీ, సుబ్బారావుపేట | జర్జాన భగవతిరావు, ఎస్‌జీటీ, కంచిలి | విభూతి కుమారస్వామి, ఎస్‌జీటీ, కొల్లిపాడు | సీపాన సూర్యనారాయణ, ఎస్‌జీటీ, కొంకడాపుట్టి | జదిష్టి రాలో, ఎస్‌జీటీ, జమేదారుపుట్టుగ | సూర రామచంద్రరావు, ఎస్‌జీటీ, కొత్తలింగుడు | కె.వి.సిహెచ్.పుష్పకుమారి, ఎస్‌జీటీ, గుణివిందలపేట | డి.సూర్యకాంతం, పీఈటీ/పీడీ, టెక్కలి | నిడగంటి సురేష్‌కుమార్, ఎస్‌జీటీ, బొరిగిపేట

మట్టి విగ్రహాల పంపిణీ

కాశీబుగ్గ: కాశీబుగ్గ బంకేశ్వరి ఆలయం వద్ద రామానంద స్వామి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గౌతు శిరీష మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేశారు.